శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఇంటింటి సర్వేపై శిక్షణ

**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** ఈ నెల 15 నుండి డిసెంబర్ 5వ తారీఖు వరకు ఇంటింటికి లెప్రసి సర్వే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహిస్తారని ప్రజలు సహకరించి కుష్ఠు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కుష్ఠు, ఎయిడ్స్, టీబి జిల్లా అధికారి బుధవారం ఒ ప్రకటనలో జి.వెంకటప్రసాద్ తెలిపారు. లెప్రసి నోడల్ సభ్యులకు కుష్ఠువ్యాధిపై ఇంటింటి సర్వే ఒక్కరోజు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, టీబీ అధికారి జి.వెంకటప్రసాద్ తెలిపారు. నేడు కావలి ఏరియా ఆసుపత్రిలో కావలి, కందుకూరు డివిజన్ అధికారులకు ఎల్‌డిసీ పరంగా శిక్షణ ఇస్తామన్నారు. 4 తారీఖున డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో నెల్లూరు, ఆత్మకూరు అర్బన్ హెల్త్ సెంటర్ల అధికారులకు, వైద్య అధికారులకు సిబ్బందికి కమ్యూనిటీ ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వేదగిరిలో నేటి నుండి పవిత్రోత్సవాలు



**నెల్లూరురూరల్, నవంబరు2 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి నుండి పవిత్రోత్సవాలు జరుగనున్నాయని ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తెలిపారు. బుధవారం నరసింహకొండ ఆలయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆరవ తేదీ ఆదివారం వరకూ జరుగనున్న పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. నిత్య పూజలు, కైంకర్యాల్లో జరిగే దోష నివారణార్ధం పవిత్రోత్సవాలను నిర్వహిస్తారని వివరించారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సూచనల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు తీసుకున్నామన్నారు. పవిత్రోత్సవాలకు విచ్చేశే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం ఉంటుందన్నారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు, ధర్మకర్తలు అల్లూరు దినేష్‌కుమార్, నెట్టెం రఘురామయ్య, పామూరు మల్లికార్జునరెడ్డి, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్నలక్ష్మి, ఇండ్ల లక్ష్మమ్మ తదితర అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు జెబికి రావడం డా॥ డిఆర్ విజయం



**కావలి రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి కళాశాలకు డాక్టర్ వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు రావడం చాలా సంతోషంగా వుందని, ఈ విజయం విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విజయమని విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అంకున్న సందర్భంగా బుధవారం కావలి జవహర్ భారతి కళాశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దొడ్ల వినయ్‌కుమార్, జెబి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు మాట్లాడారు. ఈ అచీవ్‌మెంట్ అవార్డు గొప్పగొప్ప వ్యక్తులకు, సంస్థలతో పాటు మన కళాశాలకు రావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ అవార్డు వచ్చిన వారికి పది లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవార్డు అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్య అనే ఆయుధంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని వేలాది మంది పేద విద్యార్థులను ఉన్నత విద్యవంతులుగా తీర్చిదిద్ది, పేదరిక నిర్మూలన ఆధారంగా జవహర్ భారతి కళాశాలకు ఈ అవార్డును ప్రదానం చేయడం జరిగిందన్నారు. 1951లో కావలిలో కళాశాల స్థాపించి అంచలంచెలుగా ఎదిగి జవహర్ భారతి కళాశాలకు రూపాంతరం చెంది ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత స్వర్గీయ డిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కళాశాలలో చదివిన వారు దేశవిదేశాలల్లో ఉన్నత స్థాయిలో వున్నారన్నారు. ఈ అవార్డు రావడం దొడ్ల రామచంద్రారెడ్డి చిరకాల స్వప్నమని ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, డైరెక్టర్ ఆఫ్ సెల్ఫ్ ఫైనాన్స్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, జవహర్ భారతి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ సామ్యూల్‌రాజ్, హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ జె.కృష్ణప్రసాద్, అధ్యాపకురాలు జ్యోతిశ్రీ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి





**కావలి రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొనదిన్నె కాలనీకి చెందిన జంపాని నారాయణ, కోసూరు వెంకయ్యలను ఆర్టీసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జంపాని నారాయణ మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు అయ్యప్ప మాల వేసుకున్న కావలి మండలం కొనదిన్నె కాలనీకి చెందిన కోసూరు వెంకయ్య, జంపాని నారాయణలు బుధవారం ఉదయం మహేంద్ర ప్లాట్ల వద్దకు బిక్షకు మోటార్‌సైకిల్‌లో బయలుదేరారు. వర్షం పడుతుండటంతో గొడుగు వేసుకొని వెళ్తుండగా ఆముదాలదిన్నె వద్ద వున్న పెట్రోలు బంకు సమీపంలో కావలి నుండి తుమ్మలపెంట వెళ్తున్న ఆర్టీసి బస్సు అతివేగంగా వచ్చి మోటార్‌సైకిల్‌ని ఢీకొట్టింది. కోసూరు వెంకయ్య, జంపాని నారాయణలు క్రిందపడిపోయారు. జంపాని నారాయణకు బలమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కోసూరు వెంకయ్యను చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. జంపాని నారాయణ మృతదేహానికి పంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కావలి రూరల్ ఎస్‌ఐ యం.వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్పెషల్ పార్టీ సిబ్బందికి రెండు జతల యూనిఫాం పంపిణీ




**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలోని సిబ్బంది సంక్షేమంలో భాగంగా 15వ స్పెషల్ పార్టీ సిబ్బందికి రెండు జతల స్పెషల్ పార్టీ యూనిఫాం జిల్లా ఎస్పీ విజయరావు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సేవకై నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే సిబ్బంది యొక్క సంక్షేమమే ప్రథమ కర్తవ్యం అన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమయపాలన పాటించాలని, విధులలో నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో స్పెషల్ పార్టీ సిబ్బంది అంటే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇదే విధంగా ప్రేరణతో ముందుకు వెఎళుతూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రీడలు, యోగా, వ్యాయామాలు చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది ఎక్కడ విధులు నిర్వహిస్తున్నా భోజనం, వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంతో చొరవ తీసుకుని స్వయంగా రెండు జతల స్పెషల్ పార్టీ యూనిఫామ్ ఇచ్చినందుకు సంతోషంతో స్పెషల్ పార్టీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాపరిషత్ సమావేశాలు ఫలప్రదంగా జరిగేలా చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 2 ప్రభాతవార్త** జిల్లాపరిషత్ సమావేశాలు కేవలం మొక్కుబడిగా కాకుండా..ఫలప్రదంగా జరిగేలా అధికారులందరూ పనిచేయాలని..సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించి సభపై నమ్మకం-విశ్వాసం కలిగించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన బుధవారం జిల్లాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ సమావేశాలు మొక్కుబడిగా కాకుండా ఫలప్రదంగా జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు. సభ దృష్టికి సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సభపై నమ్మకం కలిగించాలన్నారు. సభలో సభ్యులు అనేక రకాల సమస్యలను ప్రస్థావించారన్న కాకాణి ప్రాధానతాక్రమంలో ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. సభలో జెడ్పీటీసీలు పేర్కొన్న సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలేనన్న ఆయన వాటిని పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేకశ్రద్ద చూపాలన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను విప్లవాత్మకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారన్న ఆయన ముఖ్యంగా విద్యావ్యవస్థలో అమలుచేస్తున్న నాడు-నేడు పథకంలో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. అలాగే జిల్లాకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను పూర్తిచేసి ప్రారంభించడం పట్ల ఆయన సభ తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. జలాశయాల్లో నీటిలభ్యత పూర్తిస్థాయిలో వున్న నేపధ్యంలో జిల్లాలోని రైతాంగానికి ఇబ్బంది లేకుండా సాగునీరు అందిస్తున్నామన్న ఆయన ధాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామన్నారు. వీలయినంత త్వరలో రైతులకు బకాయిలు చెల్లిస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిపనులు అనేకం జరుగుతున్నా కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్న మంత్రి అటువంటివాటిని తిప్పికొట్టేందుకు ప్రజాప్రతినిధులు సిద్దంగా వుండాలన్నారు.

**టెన్త్ విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ : జెడ్పీ చైర్‌పర్సన్**

సభకు అధ్యక్షత వహించిన జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్ధులకు జిల్లాపరిషత్ తరపున స్టడీమెటీరియల్‌తోపాటు సాయంత్రం పూట స్నాక్స్ అందజేయనున్నామన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా వుండాలన్న ఆమె ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**నాడు-నేడు పనులపై ప్రత్యేకదృష్టి : ఎమ్మెల్సీ విఠపు**

సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంబంధించి నాడు-నేడు పథకంలో భాగంగా జరుగుతున్న పనులపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తోందన్న ఆయన ఇందులో భాగంగా అమలుచేస్తున్న నాడు-నేడు పథకంతో పాఠశాలలన్నీ సరికొత్తహంగులతో కళకళలాడుతున్నాయన్నారు. నాడు-నేడు మొదటివిడత పనులు జిల్లాలో చురుగ్గా జరిగాయన్న ఎమ్మెల్సీ రెండవవిడతలో పనులభారం ప్రధానోపాధ్యాయులపై పడుతోందన్నారు. దీనివల్ల హెచ్‌ఎంలు ఇబ్బంది పడుతున్నారన్న ఆయన నాడు-నేడు పనుల పర్యవేక్షణకు అదనంగా ఇంజనీరింగ్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ఇక జిల్లాలోని అనేక పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను సమీప హైస్కూళ్లలో విలీనం చేయడం వల్ల అనేక తరగతి గదులు ఖాళీ అయ్యాయన్న విఠపు బాలసుబ్రమణ్యం ఆయా గదులను అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించాలన్నారు. ఇక సంగం బ్యారేజ్ వద్ద సర్‌ఆర్ధర్ కాటన్ విగ్రహం ప్రతిష్టించాలని ఎమ్మెల్సీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**కాలువలను ఆధునీకరించండి..డీసీఎంఎస్ చైర్మన్**

సమావేశంలో పాల్గొన్న జిల్లా కో-అపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వీరి చలపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పంటకాలువను ఆధునీకరించాలన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరాలంటే కాలువలు బాగా వుండాలన్న ఆయన జిల్లాలోని అనేక పంటకాలువలు బాగాలేనందున తక్షణమే ఆయా కాలువల్లో పూడికతీత పనులు చేయించడం తదితరాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎండ్‌బి, వ్యవసాయశాఖ, జలవనరులశాఖ, విద్యుత్‌శాఖ, ఐసీడీఎస్, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ, గృహనిర్మాణ శాఖల అధికారులు తమతమ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సభ్యులకు వివరించారు. ఇక సభకు హాజరయిన సభ్యులు ధాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిలు..చెరువులు-కాలువల మరమ్మత్తులు, చెరువుల్లో అక్రమంగా మట్టి తరలింపు..రోడ్ల మరమ్మత్తులు.తదితరాలపై అధికారులను ప్రశ్నించారు. కాగా ఈ సమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆఫ్కాస్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, పంచాయితీరాజ్ ఎస్‌ఈ సుబ్రమణ్యం, జలవనరులశాఖ ఎస్‌ఈ కృష్ణమోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ రంగవరప్రసాద్, డిపిఓ ధనలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, మెప్మా పీడీ రవీంద్ర, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసులు, డిఇఓ రమేష్, సమగ్రశిక్ష ఏపీడీ ఉషా, డీటీసీ చందర్, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11నుండి కార్తీక లక్ష దీపోత్సవం



**నెల్లూరురూరల్, నవంబరు2 ప్రభాతవార్త** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 11వతేదీ శుక్రవారం నుండి 13వతేదీ ఆదివారం వరకూ కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, టిటిడి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని వారి స్వగృహంలో కార్తీక లక్ష దీపోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటి ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌కళాశాల మైదానంలో ఈకార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఉజ్జయిని మహాకళేశ్వర శివలింగంతో పాటూ ముక్తినాథ్ శ్రీమహావిష్ణువు నమూనా ప్రతిమలను లోకకళ్యాణార్ధం ప్రతిష్టిస్తామన్నారు. భక్తులు తమ స్వహస్తాలతో శివలింగానికి అభిషేకించుకునే సదవకాశం కల్పించామన్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. కమిటి సభ్యులు కంజర్ల భాస్కరశర్మ, మద్దిర విశ్వనాధ్, ప్రభాకరశర్మ, సునీల్‌కుమార్, విజయసారధి, తిరుపాల్‌రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో పూడికతీత

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న ప్రధాన పంట కాలువలు వర్షపు వరద నీటితో నిండిపోవడంతో కమిషనర్ డి.హరిత బుధవవారం యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టారు.

స్థానిక ఎన్టీఆర్ నగర్, చింతారెడ్డిపాళెం, చిల్డ్రన్స్ పార్క్ తదితర ప్రాంతాల్లోని జాతీయ రహదారిని అధికారులతో కలిసి పరిశీలించిన కమిషనర్ కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు, మట్టిని జేసీబీల సహాయంతో తొలగించి ప్రవాహాన్ని పునరుద్ధరించారు.



## పొంగి ప్రవహిస్తున్న వాగులు-వంకలు









**నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 2 ప్రభాతవార్త** ఈశాన్య రుతుపవనాలు..అల్పపీడనాల ప్రభావం కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాలు బుధవారం కూడా కొనసాగాయి. బుధవారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సరాసరిన 35.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అప్పటినుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరో 17.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మొత్తం మీద బుధవారం మధ్యాహ్నం వరకు జిల్లాలో 47.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్టయ్యింది. అత్యధికంగా దగదర్తి మండలంలో 110.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం గమనార్హం. ఇక మండలాలవారీగా తోటపల్లిగూడూరులో 89.6, కోవూరులో 85.4, కొడవలూరులో 84, ఇందుకూరుపేటలో 102, విడవలూరులో 102.2, వెంకటాచలంలో 75.6, సైదాపురంలో 72, అల్లూరులో 91.2, కావలిలో 83.2, నెల్లూరురూరల్‌లో 7.2, నెల్లూరుఅర్బన్‌లో 69.6, బుచ్చిరెడ్డిపాలెంలో 62, ముత్తుకూరులో 63, సంగంలో 48.2, పొదలకూరులో 84, జలదంకిలో 58, మనుబోలులో 57.8, రాపూరులో 45.4, కలిగిరిలో 37.8, కందుకూరులో 39.4, ఉలవపాడులో 12.2, వలేటివారిపాలెంలో 22.8, గుడ్లూరులో 12.8, ఆత్మకూరులో 22.6, లింగసముద్రంలో 15.4, కలువాయిలో 40.4, కొండాపురంలో 29.6, ఏఎస్‌పేటలో 28, అనంతసాగరంలో 32.6, మర్రిపాడులో 19.6, సీతారాంపురంలో 10.8, ఉదయగిరిలో 18.2, చేజర్లలో 57, వరికుంటపాడులో 3, వింజమూరులో 12.6, దుత్తలూరులో 27 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి



## పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్‌కోటు పంపిణీ



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పారిశుద్య కార్మికులకు మున్సి పల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైసిపి నాయకులు మోర్ల భరత్ రైన్‌కోట్టు,గ్లౌజులు పంపీణి చేశారు.ఈ సందర్బంగా చైర్‌పర్సన్ సుప్రజ మాట్లాడుతు పారిశుద్య కార్మికుల వర్షంలో పడుతున్న కష్టాలను చూసి చలించి రైన్‌కోట్లు అందచేయడం జరిగిందని చెప్పారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బం ది, సూపర్‌వైజర్లు,కార్మికులు పాల్గోన్నారు.

## ఘనంగా మేకపాటి గౌతంరెడ్డి 51 వ జయంతి



**సంగం నవంబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో మాజీ మంత్రి దివంగత నేత మేకపాటి గౌతం రెడ్డి 51 వ జయంతి వేడుకలు వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించా రు. వైసిపి నాయకులు క్రేన్‌తో దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి, దివంగతనేత వైఎ స్ రాజశేకర్‌రెడ్డి విగ్రహాలకు గజమాలలు వేశారు.ఈ సందర బ్ంగా వైసిపినాయకు లు కంఠాబత్తిన రఘునాదరెడ్డి మాట్లాడు తు దివంగతనేత మాజి మంత్రి వర్యులు మేకపాటి గౌతంరెడ్డి సేవలు మరువలేనివని అన్నారు.ఆయన బాహంగా మనమద్యలేక పోయినా మన హృదయాలలో చిరస్దాయిగా ఉంటారని స్పష్టం చేశారు.మనస్సు న మంచి వ్యక్తి గా,వివాదరహితుడుగా మన మనస్సు లో నిలిచిపోయారని అన్నారు.ఈకార్యక్రమంలో వెలుగు కార్యలయంలో పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.37 యూనిట్లు రక్తదానం చేశారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, సొసైటీ అద్యక్షులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి,పట్టాభిరామిరెడ్డి,చందనకుమార్,ఎంపిటిసి సభ్యులు ముడిమల్లికార్జునరెడ్డి,కొల్లి పెంచలరెడ్డి, కాకు మధుసూదన్‌యాదవ్ ,మాజీ జడ్‌పిటిసి దేవసహాయం, గుండాల బాల చంద్రారెడ్డి, నరేష్ ,కో ఆప్షన్ మన్సూర్,రావుల ప్రసాద్‌గౌడ్ , పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గోన్నారు.

## హరిహరపుత్ర ఆలయంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** వింజమూరులోని పాపిరెడ్డినగర్‌లో వేంచేసియున్న శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని బుధవారం మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయదాతలుగా పోరెడ్డి జగన్‌రెడ్డి-ప్రభావతి దంపతులు వారి కుటుంబ సభ్యులు నేహశ్రీవల్లి, స్నేహశ్రీవల్లి లు జగన్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయ శుద్ధి చేసి చిత్రపటాలకు సుగంధభరిత మాలలు వేసి, విగ్నేశ్వర, కుమారస్వామిలకు పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించారు. అయ్యప్పమాలధారణ చేసినవారు, గోవిందమాల ధరించిన వారు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదుకు చివరితేదీ 7



**వింజమూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు ఈనెల 7వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ స్వరూపరాణి తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు అవసరమైన ఓటరు జాబితాను తయారు చేస్తున్నారని కావున అర్హులైనవారు ఆధార్‌కార్డు కాపీ, డిగ్రీ , డిప్లొమో ఒరిజనల్, ప్రొవిజినల్ సర్టిఫికేట్ కాపీలు, ఒక ఫోటో ను జతచేసి దరఖాస్తును పూర్తిచేసి ఆన్‌లైన్‌ద్వారా కానీ, నేరుగా కానీ దరఖాస్తును అందజేసి ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి వారికి సమాచారాన్ని సచివాలయ సిబ్బంది అందించాలన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వింజమూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో తడిసిన విద్యుత్ పరికరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు పేర్కొన్నారు. వర్షాల కారణంగా విద్యుత్ తీగలు, ఇనుప స్థంభాలను తాకకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలు ముఖ్యంగా విద్యుత్ తీగలున్నచోటుకు వెళ్ళకుండా చూడాలన్నారు. తడిసిన స్థంభాలను తాకవద్దన్నారు. ఇంట్లోని స్విచ్‌బోర్డులను తడిచేతులతో తాకరాద న్నా రు. పొడిగా ఉన్న చిన్న కర్ర, ప్లాస్టిక్ వస్తువులతో స్విచ్‌లు వేసుకోవాలన్నారు. వర్షాల వలన ఎక్కడైనా వి ద్యుత్ తీగలు వేలాడుతున్నా, పడి ఉన్నా వెంటనే ట్రాన్స్‌కో కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. విద్యుత్ జిల్లా , డివిజనల్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు లైన్‌మెన్‌ల ద్వారా ఆయా ప్రాంతాల్లో వర్షాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారన్నారు.

## ఖరీఫ్ ఈక్రాప్ జాబితా సరిచూసుకోండి



**బిట్రగుంట, నవంబరు 2 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేయబడ్డ ఈక్రాప్ జాబితాను ఆయా రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించి సిద్దంగా వుంచినట్లు మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి తెలిపారు. బోగోలు 1వ సచివాలయంలో బుధవారం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈక్రాప్ జాబితాలో ఏదైనా పొరపాట్లు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారుమడులు, నాట్లు వేసిన పొలంలో నీరు బయటకు వెళ్లేందుకు దారులు ఏర్పాటు చేసుకోవాలని రైతులను కోరారు. ఈ వర్షాల వల్ల మండలంలో వెయ్యి ఎకరాల నారుమడులు దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనా జాబితా తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అంజేశామన్నారు.

## ఇంటింటి సర్వేపై శిక్షణ

**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** ఈ నెల 15 నుండి డిసెంబర్ 5వ తారీఖు వరకు ఇంటింటికి లెప్రసి సర్వే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహిస్తారని ప్రజలు సహకరించి కుష్ఠ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కుష్ఠు, ఎయిడ్స్, టీబి జిల్లా అధికారి బుధవారం ఒ ప్రకటనలో జి.వెంకటప్రసాద్ తెలిపారు. డీఎంహెచ్‌ఓ ఎం.పెంచలయ్య ఆదేశాల మేరకు లెప్రసి నోడల్ సభ్యులకు కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వే ఒక్కరోజు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, టీబీ అధికారి జి.వెంకటప్రసాద్ తెలిపారు. నేడు కావలి ఏరియా ఆసుపత్రిలో కావలి, కందుకూరు డివిజన్ అధికారులకు ఎల్‌డిసీ పరంగా శిక్షణ ఇస్తామన్నారు. 4 తారీఖున డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో నెల్లూరు, ఆత్మకూరు అర్బన్ హెల్త్ సెంటర్ల అధికారులకు, వైద్య అధికారులకు సిబ్బందికి కమ్యూనిటీ ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ చేసిన న్యాయవాది దంపతులు




కావలి, నవంబరు 2 ప్రభాతవార్త కావలి పట్టణ సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న నిరుపేద మహిళ హబీమున్నీసాకు మోటార్‌తో కూడిన పెద్ద కుట్టు మిషన్‌ను కావలి పట్టణ ప్రముఖ న్యాయవాది పి.వి.శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మజ, కుమారుడు భార్గవరెడ్డిలు వితరణ చేశారు. బుధవారం సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.ఏసుబాబు, గౌరవాధ్యక్షులు పాస్టర్ ఇ.జయపాల్, స్విఫ్ట్ డైరెక్టర్ పాడేటి ధామస్,బద్రీనాద్, స్విఫ్ట్ టీం సభ్యులు చంద్రశేఖర్, నవీన్, షాలేము, రూబిన్, కుట్టు శిక్షణ ట్రైనర్ ఆయేషా, తదితరులు పాల్గొని మాట్లాడారు. దాతను అభినందించారు.

**SRI SAI SCHOOL OF NURSING**
Pulla Reddy Nagar 1st South,
Kavali, SPSR Nellore Dt.
Go.MS.No.292/ Date: 05-11-2012-AP NMC/GNT/2421/2019- Dt.23-07-2019
2022-23 సంవత్సరమునకు సంబంధించి GNM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

| కోర్సు | విద్యార్హత | మేనేజ్‌మెంట్ సీట్స్ | గవర్నమెంట్ సీట్స్ | వయస్సు |
|---|---|---|---|---|
| GNM | INTER ఎనీ గ్రూప్ | 24 | 36 | 16 సం॥ నుండి 29 సం॥ వరకు |

అర్హత గల అభ్యర్థినిలు అడ్మిషన్లు కొరకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెంటనే కార్యాలయం నందు సంప్రదించగలరు.
గమనిక : SC, ST, BC (C) విద్యార్థినులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.
మా కళాశాల నందు కోర్సు పూర్తి చేసిన వారికి కార్పోరేట్ హాస్పిటల్ నందు నెలకు 15,000/- రూపాయలతో ఉద్యోగ అవకాశము కల్పించబడును.
కరస్పాండెంట్ : గోసల దశరధ రామిరెడ్డి, సెల్: 9492336939, 9059643969

## మానసిక ఒత్తిడితో విధులు నిర్వహించలేకున్నాం



**కోవూరు, నవంబరు2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులకు సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం వలన మానసిక ఒత్తిడికి గురై తీవ్ర అనారోగ్య పాలవుతున్నామని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజకు మండల వీఆర్వోల సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పనులు ప్రాధాన్యత క్రమంలో పనిచేయుటకు నిర్ణీత సమయాన్ని కేటాయించాలని వారు కోరారు. జగనన్న భూహక్కు-భూసర్వే పథకంలో భాగంగా రీసర్వే వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారని, తగిన సిబ్బంది లేకపోవడంతో ఆశించిన మేర ఈ పనులు ఏచయలేకపోతున్నామన్నారు. అదేవిధంగా రీసర్వేకు ఇతర మండలాల నుంచి వచ్చిన సిబ్బందికి భోజనం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులు ఆదేశించారని, ఇది వీఆర్వోలకు ఆర్థిక భారమై ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రాధాన్యత క్రమంలో పనులు అప్పగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## తాలూకా ప్రాంగణంలో కూలిన చెట్లు



**కోవూరు, నవంబరు2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో కురిసిన అకాల వర్షాలకు తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని పలు చెట్లు నేలకొరిగాయి. దీంతో కూలిన చెట్లు విద్యుత్ తీగలపై పడి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో సిబ్బంది యుద్ధప్రాతిపదికన సంఘటనా స్థలానికి చేరుకుని కూలిన చెట్లన్నీ తొలగించి సకాలంలో విద్యుత్ సరఫరా అందించేలా దృష్టి పెట్టారు.

## ఎమ్మెల్సీఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



**సైదాపురం, నవంబరు2, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండలంలోని ఊటుకూరు, తురిమెర్ల, కలిచేడు, సైదాపురం 1, సైదాపురం 2 సచివాలయాలను బుధవారం ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా సమయానికి బయోమెట్రిక్ హాజరు వేయని సైదాపురం 1, 2 లోని సిబ్బందికి మెమో ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 7వ తేదికి గడవు ముగిస్తుందని, సచివాలయ సిబ్బంది వలంటీర్లకు సంబంధం లేకుండా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరుయూనిఫామ్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలిచేడు గ్రామ సర్పంచు ఎస్.సురే ష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు జిలానీ బేగ్, కృష్ణ చైతన్య, మునెమ్మ,సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## పంట నమోదుపై రైతులకు గ్రామ సభ



**సైదాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి ఆధ్వర్యంలో రైతులకు పంట నమోదు పరిశీలనపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ - క్రాప్‌కు సంబంధించినటువంటి రైతుల పంట నమోదు వివరాలను డిస్‌ప్లే ద్వారా చూపించడం జరిగిందని తెలిపారు. అలాగే రైతుల వివరాలను సోషల్ ఆడిట్ నిమిత్తం స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో వివరాలను ఉంచడం జరుగుతుందన్నారు. ప్రధానంగా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు అందబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ గ్రామ సభలో రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కండలేరులో 53.228 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు 2 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 53.228 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో వరదనీటి రూపేణా 1300 క్యూసెక్కులు,సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా 1130 క్యూసెక్కుల చోప్పున జళాశయంలోకి 2430 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జళాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 220క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 138 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700 క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2233 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలు జలమయం

**బిట్రగుంట, నవంబరు 2 ప్రభాతవార్త** బోగోలు మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాళ్ళతిప్ప, రామస్వామిపాళెం గిరిజన కాలనీ, చెంచు లక్ష్మీపురం వంటి పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్దంగా వుండాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు అధికారులను ఆదేశిం చారు. కాగా తహశీల్దార్ కార్యాలయంలో గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు కంట్రోల్ రూమ్‌ని కూడా ఏర్పాటు చేశామని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## గడప,గడపకు మన ప్రభుత్వం వాయిదా

**జలదంకి,నవంబర్2,ప్రభాతవార్తః** జలదంకి మండలంలో నేటి నుంచి ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డి జరుపతలపెట్టిన గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వాయిదావేసినట్టు ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశాడు.ఈశాన్యఋతుపవనాల కారణంగా మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా వాయిదా వేయవలసి వచ్చిందని తదుపరి ఎపుడు అన్న విషయం ప్రకటిస్తామని ఆయన చెప్పాడు. అందరూ దీనిని గుర్తించాలని ఆయన కోరారు.

## సమాజంలో పెరుగుతున్న అవినీతిని నిర్మూలించాలి



**జలదంకి,నవంబర్2,ప్రభాతవార్తః**అవినీతి నిరోదక చట్టాలను పటిష్టంగా అమలు పరచి సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతిని నిర్మూలించాలని కావలి న్యాయస్తానాల స్వశ్చభారత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి అన్నారు.కేంద్ర విజిలెన్సు కమీషన్ ఆదేశాలమేరకు స్తానిక ఆంద్రప్రగతి గ్రామీణబ్యాంక్ ఆద్వర్యంలో అవినీతి వ్యతిరేక విజిలెన్సు వారోత్సవాలు బుధవారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్దిక,రాజకీయ,మరియు సామాజిక పురోగతికి అవినీతి ఒక ఆటంకంగా మారిందని పేర్కొన్నారు.దీని నిరోదానికై పౌరసంస్తలు,ప్రజలు నడుంకట్టి అందరిని చైతన్యపరచి తద్వారా మహాత్మా గాంధి కలలుగన్న అవినీతిరహిత సమాజంకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.బ్యాంకు మేనేజర్ శైలజ మాట్లాడుతూ విధినిర్వహణలో పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు.ఖాతాదారులతో ప్రతిజ్ఞ చేయించారు. బ్యాంక్ అదికారులు భానులత,కీర్తి,బాలాజి సిబ్బందితోపాటు ఖాతాదారులు తదితరులుపాల్గొన్నారు.

## మద్యతరగతి వర్గాలకు మౌలిక వసతులతో కూడిన స్థలాలు



**కందుకూరు,నవంబర్2,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో మద్యతరగతి ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఎంఐజి లేఔట్లను బుధవారం పంపిణీ చేశారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా ఇంటి స్థలాలను అందజేశారు.ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో ఒక్క కందుకూరులోనే మద్యతరగతి వర్గాలకు ఇళ్ల స్థలాలను ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆలోచన కందుకూరును ఆదర్శంగా తీసుకుని ఆయన ఇచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఈ లేఔట్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా కందుకూరులోఈ పాటికే ఇంటి ప్లాట్లను మున్సిపల్ అధికారులు ప్రణాళికా బద్ధంగా ఏర్పాటు చేశారు.ఇందులో ప్రభుత్వానికి నగదు చెల్లించి ఇంటి స్థలాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుంది.ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ అవకాశాన్నికల్పించారు.దాదాపు రెండేళ్లపాటు సాగిన ఈ ప్రయత్నంలో ఇంటి స్థలాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఇంకామౌళిక వసతులు కల్పించా ల్సి ఉంది.ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు 400మందికి పైగా ప్రభుత్వానికి నగదు చెల్లించారు.వారికి లాటరీ పద్దతి ద్వారా బుధవారం నివేశ స్థలాలకు అనుమతి పత్రాలు అందజేశారు.

## కోవూరు సీఐ చొరవ- పూడిన గుంటలు



**కోవూరు, నవంబరు2 ప్రభాతవార్త :** కోవూరులోని మినీ రహదారి ఇనమడుగు సెంటర్‌లో గత చాలా కాలంగా రహదారి పూర్తిగా గుంతలమయమైంది. దీంతో ద్విచక్ర వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐరామకృష్ణారెడ్డి, ఎస్సైడి.వెంక టేశ్వరరావులు యుద్ధప్రాతిపదికన గుంతలు పూడ్చేందుకు రాళ్లు, మట్టి తీసుకువచ్చి జేసీబీ ద్వారా యు ద్ధప్రతిపదికన గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతవాసులు సీఐ, ఎస్సైలను ప్రత్యేకంగా అభినందించారు. సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు మాత్రం రహదారిపై పడిన గుంతలను పూడ్చిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.

## అయ్యప్ప ఆలయంలో కోనసాగుతున్న అన్నదానం



**రాపూరు, నవంబరు 2 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కర్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు 8వ రోజైన బుదవారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు,గంగాజలం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం మద్యాహ్నంరాపూరు పట్టణం కాపువీధికి చెందిన ఉపాధ్యాయుడు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రాజేశ్వరీ దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబానికి అకాశ దీపం వెలిగించారు. అనంతరం స్వామి వార్ల ఆలయంలో అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాములకుబండి వేణుగోపాల్ రెడ్డి భిక్ష కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యమ్రంలో పాల్గోని పూజలు నిర్వహించి బిక్ష స్వీకరించారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన ఆర్టీసి అధికారులు



**కావలి, నవంబరు 2 ప్రభాతవార్త** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని పొందిన డాక్టర్ మంచికంటి రామస్వామిని ఆర్టీసి అధికారులు సత్కరించి అభినందించారు. బుధ వారం కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి మల్టీ స్పెషాలిటీ వైద్యశాలకు వెళ్లి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం పది రూపాయల ఫీజుతో వైద్యం చేయడం ప్రారంభించిన డాక్టర్ మంచికంటి రామస్వామి తన హస్తవాసితో పేద, మధ్యతరగతి ప్రజల అభిమానాన్ని పొందారన్నారు. అనతికాలంలోనే కావలి ప్రజలకు అందుబాటులో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించి ఉన్నత వైద్య సేవలందించారన్నారు. కొవిడ్ విపత్కర పరిస్థితులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాధితులకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవ లందించారన్నారు. తమ ఆర్టీసి కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ వారి అభిమానాన్ని కూడా పొందారన్నారు. డాక్టర్ రామస్వామికి అవార్డు లభించడం పట్ల కావలి ప్రజలందరూ గర్వపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, మార్కెటింగ్ సూపర్‌వైజర్లు డాకారపు రవిప్రకాష్, ఎస్.కె.యం.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ళ అవసరాలకు అనుగుణంగా సమాధులతోట



**నెల్లూరురూరల్, నవంబరు2 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ నియోజకవర్గంలో వందేళ్ళ ప్రజావసరాలకు అనుగుణంగా సమాధులతోటను తీర్చిదిద్దామని స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. క్రైస్తవుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని అన్ని మౌళిక వసతులు కల్పించామన్నారు. రూరల్ పరిధిలోని అల్లీపురం టిడ్కో ఇళ్ళ సమీపంలో రూ.2.33కోట్ల అంచనాలతో నిర్మించిన సమాధుల తోటను బుధవారం క్రిస్టియన్ మతపెద్దలు, దైవసేవకుల మధ్య మేయర్ పోట్లూరు స్రవంతి, వైకాపా కార్యదర్శి గిరిధర్‌రెడ్డిలతో కలసి ప్రారంభోత్సవం చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వీకులు శాశ్వతంగా విశ్రాంతి తీసుకునే స్మశానవాటికలను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆది నుండి తనవంతు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో రూరల్ పరిధిలో హిందూ, ముస్లిం, క్రిష్టియన్ తేడా లేకుండా అన్ని స్మశానవాటికలు పునరుద్దరిస్తున్నామన్నారు. కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు, కొత్తూరులలో సమాధులతోటలకు స్థలాలు కేటాయించామన్నారు. సమాధులతోటల నిర్వహణకు కమటి ఏర్పడాలన్న ఆయన ఫాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మతపెద్దలు, దైవసేవకులు, స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిన రఘురామ్‌యాదవ్



**నెల్లూరురూరల్, నవంబరు2 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో వైకాపానాయకులు, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామి ఇచ్చారు. బుధవారం నగరంలోని వైకాపా రూరల్ కా ర్యాలయంలో నగరంలోని 28వ డివిజన్‌కు చెందిన టిడిపి నాయకులు రఘురామ్‌యాదవ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో వైయస్సార్సీపిలో చేరారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్‌లో ఎన్నికల వేళ మాత్రమే రాజకీయాలు చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సం క్షేమం అందజేత, అభివృద్ధి సాధనలక్ష్యంతో ముందుకు సాగుతా మన్నారు. భవిష్యత్తులో ప్రజలతో పాటూనాయకులు, కార్య కర్తల కు మరింత మేలు చేస్తామన్నారు. రూరల్ అభివృద్ధితో పా టూ నాయకులు, కార్యకర్తలకు తమ అండదండలు ఎల్లవేళలాఉంటా యన్నారు. రఘురామ్ ఈసందర్భంగా మాట్లాడుతూ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై వైకాపాలో చేరానని ప్రకటించారు.

## సచివాలయాలలో అన్ని రకాల వైద్యసేవలు



**చిల్లకూరు నవంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలలో వైఎస్ఆర్ క్లీనిక్ నందు 67 రకాల మందులు14 రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఆరాఫత్ తెలిపారు. బుధవారం నెలబల్లి,రెట్టపల్లి గ్రామంలో ఉపకేంద్రం నందు కుటుంబ డాక్టర్ విధానం,ప్యామిలి,ఫిజిషియన్ డాక్టర్ విధానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గర్భవతులు బాలింతలు,వృద్దులు దీర్ఘకాలిక వ్యాది గ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో నెలకు 2 సార్లు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు ప్రియాంక,సూపర్‌వైజర్ రవికుమార్,సిహెచ్ సుదీప్తిప్రియాంక,ఎఎన్ఎం వెంకటరత్నమ్మ,హరికృష్ణ,రమణమ్మ,సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతంరెడ్డి జయంతి వేడుకలు



**చేజర్ల,నవంబర్ 2,ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో దివంగతమంత్రి మేకపాటి గౌతంరెడ్డి 51వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చేజర్ల జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి ఆధ్వర్యంలో ఆదూరు పల్లి పంచాయతీ కార్యాలయంలో దివంగత ఎమ్మెల్యే గౌతంరెడ్డిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. గౌతంరెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు .ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి ఆధ్వ ర్యంలో మాముడూరులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు . ఆత్మకూరు రెడ్‌క్రాస్ సొసైటీకి 80యూనిట్లు రక్తాన్ని అందించారు .మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి , ఎంపిపి బాలిరెడ్డి రమాదేవిలను వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. గౌతంరెడ్డితో తమకున్న అనుబంధంగురించి కార్యకర్తలు వివ రించారు. మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేజర్లలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌతంరెడ్డి లేని లోటు ఎవరూ తీర్చలేరని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే సమయంలో హఠాన్మరణం జరగడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు. చేజర్ల పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాల్ని హరిస్తున్న వైసిపి పాలకులు



**కావలి, నవంబరు 2 ప్రభాతవార్త** కావలి వైసిపి పాలకులు ప్రజల ప్రా ణాలను హరిస్తున్నారని తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలుగుదేశం పార్టీకావలి నియోజ కవర్గ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. తుమ్మలపెంట రోడ్డులో బుధవారం ప్రమాదంలో చిక్కుకొని చని పోయిన జంపాని నారా యణ మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలలో మాలేపాటి సందర్శించి బంధువులను ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావలి రూరల్ మండలం ఆముదాల దిన్నె పంచాయతీ కొనదిన్నె గ్రామస్తులు జంపాని నారాయణ, కోసూరు వెంకయ్యలు మోటార్‌బైక్‌పైన తుమ్మలపెంట రోడ్డు నుండి కావలి శివాలయానికి వస్తున్నారన్నారు. తుమ్మలపెంట రోడ్డులోని గుంతల మూలంగా బైక్ యాక్సిడెంట్ జరిగి జంపాని నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. కావలి ఏరియా వైద్యశాలకు తరలించి పోస్టుమా ర్టమ్ నిర్వహించారన్నారు. తుమ్మలపెంట రోడ్డు ప్రమాదాలకు ఆలవాలంగా మారిందని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వైసిపి పాలకులకు, ప్రభుత్వానికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కనికరం లేకుండాపో యిందన్నారు. ఈ పాలకుల, అధికారుల కళ్లు తెరిపించేందుకు తుమ్మలపెంట రోడ్డు గుం తల్లో, బురదల్లో బైఠా యించి నిరసనలు వ్యక్తం చేయడం కూడా జరిగిందన్నారు. ఆర్‌అండ్‌బి అధికారులతో కూడా మొరపెట్టు కోవడం జరిగిందన్నారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి దాపురిస్తుందని కూడా ఈ పాలకులను, అధికారులను హెచ్చరించడం జరిగింద న్నారు. ప్రజల ప్రాణాలంటే వైసిపి ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఏమిటని దుయ్యబట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగా టమాడుతున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తుమ్మలపెంట రోడ్డు గుంతల కార ణంగా ప్రమాదానికి గురై చని పోయిన జంపాని నారాయణ కుటుంబ సభ్యుల ఉసురు ఈ వైసిపి ప్రభు త్వానికి తగులుతుందని మాలేపాటి శాపనార్థాలు పెట్టారు. ఇప్పటికైనా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని తుమ్మలపెంట రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టకపోతే జరిగే పరిణామాలకు ఆయన పూర్తి స్థాయిలో బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మాలేపాటి వెంట టిడిపి కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పార్టీ ముఖ్యనాయకులు ఉప్పాల మాలకొండయ్య, రూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అహ్మద్, ప్రధాన కార్యదర్శి రఫీ, జంపాని శ్రీను, ఉప్పాల శ్రీనివాసులు, దాసు, చక్రపాణి, తుమ్మలపెంట గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎస్‌ఆర్‌టిసి కార్తీక మాస బస్సు సర్వీసులు నడపడం ఎంతైనా అభినందనీయం



**కావలి, నవంబరు 2 ప్రభాతవార్త** కార్తీక మాస వేడుకలను పురస్కరించుకొని కావలి ఎపిఎస్‌ఆర్‌టిసి అధికారులు ప్రఖ్యాత శివ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపడం ఎంతైనా అభినందనీయమని గ్రీన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి తెలిపారు. కావలి ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో బుధవారం అరుణాచలం గిరి ప్రదక్షణ, పంచారామ క్షేత్ర దర్శిని కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్తీక మాసంలో మహిళలు పలు శివ క్షేత్రాలలో పూజలు చేయాలన్న సంకల్పం వుంటుం దన్నారు. వారి మనోభావాలకు అనుగుణంగా ఆర్టీసి అధికారులు అందుబాటు చార్జీలతో తక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాటాడుతూ మహిళల, భక్తుల కోరిక మేరకు కార్తీక మాసంలో పరమేశ్వరుడికి ప్రీతిపాత్రమైన కార్తీక సోమవారం నాడు ఒకే రోజున పంచారామాల దర్శనం అంటే ఐదు ప్రముఖ శైవక్షేత్రాలను దర్శించుకునేలా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సులు ఆది వారం రాత్రి పది గంటలకు కావలిలో బయలుదేరుతుందన్నారు. సోమవారం అమరావతిలోని అమరా రామం, భీమవరంలోని సోమేశ్వరాలయం, పాలకొల్లులోని క్షీరారామం, సామర్లకోటలోని కొమరారామంలు దర్శించుకొని మంగళవారం ఉదయం ఏడు గంటలకు కావలికి ఈ ప్రత్యేక బస్సులు చేరుతాయన్నారు. అలాగే అరుణాచలం గిరిప్రదక్షణ బస్సులు కావలిలో ఆదివారం ఉదయం 9 గంటలకు బయలుదేరి తిరుపతి, చిత్తూరు మీదుగా వేలూరులోని బంగారు దేవాలయం దర్శనం చేసుకొని రాత్రి పది గంటలకు అరు ణాచలం చేరుతుందన్నారు. గిరి ప్రదక్షణ, దర్శనం అనంతరం ఉదయం 7 గంటలకు అక్కడ బస్సులు బయలుదేరి కావలికి సాయంత్రం 4 గంటలకు చేరుతుందన్నారు. ఈ బస్సులో ప్రయాణించే వారికి మంచి నీటి సీసాలు, పసుపు, కుంకుమ, తినుబండారాలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపార ప్రముఖులు వేమూరు శ్రీనివా సులు,ఎస్‌బిఐ లైఫ్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఖాదర్ మస్తాన్, ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, ఎస్.కె.యం.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పికెపాడు ఎర్రచెరువు వేలంపాట వాయిదా



**నెల్లూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం పడమటికంభంపాడు లో బుధవారం జరగా ల్సిన ఎర్రచెరువు బహిరంగ వేలం పాట వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎం.నరే ంద్ర తెలి పారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లా డుతూ డిఎల్‌పిఒ ఆదేశాల మేరకు ఎర్రచెరువుకు వేలం పాట నిర్వహించామని, విషయాన్ని అధికారులకు తెలి యజేసి మరలా బహిరంగ వేలంపాట నిర్వహించే ప్రక టన తేదీని తెలియజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ కత్తి లావణ్య , మహిళాపోలీస్ డి.పెర్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలు

**నెల్లూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** అనంతసాగరంలో బుధవారం దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలు వైసిపి మండల కన్వీనర్ , జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆధ్వ ర్యంలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలాధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ , వైసిపినాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి, ఓబులురెడ్డి, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి,పి.ఈశ్వరయ్య, సర్పంచ్‌లు బొర్రా శోభ, కె.లక్ష్మీదేవి, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.









వెంకటాచలం మండలంలోని కాకుటూరులో మంత్రి కాకాణి పర్యటన